గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

EGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. **REGISTERED No. M. 2185**

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర వైశాఖ బ॥ ౯ బుధవారము. (౨౫ మే ౧౯౨౭) { సంచిక ౬.

ప్లేగు (బొబ్బ రోగము)

„ఒకవైపు నూయి ఇంకొకవైపు గొయ్యి" అను రీతిగా నొకవైపు „అన్నమో రామచంద్రా" యను నట్లు చేయుచున్నది మరొకవైపునుండి ప్లేగు నిలువ నీయకుండునట్లు చేయుచున్నది.

ప్రస్తుతము హైదరాబాదు, సికింద్రాబాదు మరియు చుట్టుప్రాంతములకూడ ప్లేగు ప్రబలియున్నది, కనుక ప్రతిమనుజుడును సాధ్యమైనంతవరకు కృషిసలిపి దానిరూపుమాపవలెయును,

ఇది మనుష్యుల వ్యాధికాదని చెప్పుట తప్పను. అట్లైనచో మందలకొలదిజనులు ఏల చచ్చుచున్నారు? ప్లేగు ఎలుకల వ్యాధియని వైద్యశాఖవారిచే నిర్ణయింపబడినది. ఎలుకలు మనుష్యగృహములందును లెక్కకుమిక్కుటముగా నుండుటచేత, వాటియొక్క వ్యాధి వాటితో కలసియుండు వారినంటుక మనకు సోకవచ్చును,

ఎలుకలు పలువిధములుగలవు. అందు మనము ముఖ్యముగా రెండుజాతులను గమనింపవలయును అవి ఇంటియెలుకలు మరియు అడవియెలుకలు. వీరెండింటిలో కూడను పలు విధములు కలవు గాని మన వ్యాధికి ఇంటియెలుకలే ప్రధానమైనవి ఇంటియెలుకలలో, పెక్కురకములు కలవు, వీటిలో మనము ప్రతిదినము చూచుచున్న పెద్దనల్లయెలుకలే కారణము

కొన్ని ఎలుకలు పైనుండి కప్పుఎడీన మరికొన్ని కాలువలయందు రేయుంబగళ్లు గడుపును, ఆహారముకు మాత్రము గృహముప్రవేశించి దొరకినవెల్ల భుజించును ఇదిమాత్రమేకాక పోట్లాడుచుండుటచేత నచ్చటి నుండి వ్యాధికలుగజేయు సూక్ష్మక్రిములను గృహములందు ప్రవేశపెట్టును ప్లేగుయొక్క సూక్ష్మ కీటకములు కూడ నీఎలుకలవలన వచ్చును. ఈ క్రిములు నిటునటు తిరుగుచున్న నల్లనిపెద్దఎలుకల నాశ్రయించును మరియు వీటినుండి వ్యాధి మనుష్యులకంటును

ప్లేగు సూక్ష్మకీటకము క్రిమి „బ్యాసిలస్ పెస్టిస్" కలుగుచున్నది ఈక్రిములు ప్రవేశించియున్నటువంటి జంతువులయొక్క రక్తములో వృద్ధిచెందును కనుక యీ క్రిములు నల్లిమెలయొక్కయు ఎలుకలయొక్క రక్తమున బ్రతుకును

మనుష్యులయందును కొందరు పశువులయందును గోమారి, కీటకములు మొదలగునవో నట్లు నల్లిమెలు కూడ ఎలుకల దేహమునందున్నవి నల్లిమెలు వివిధములు కలవుగాని నీటిఎలుకలయందు ప్రత్యేకమైన నల్లిమెలు కలవు, వాటివలననే కలుగుచున్నది.

„బ్యాసిలస్ పెస్టిస్" అనబడు నల్లిమెలయొక్క కడుపులో అతివేగముగా వృద్ధిబొంది సంఖ్యాకముగా పెరుగును ఇట్టిక్రిములను కలిగియున్న నల్లిమెలను [infected flea] అందురు ఇవి చీకటిగల గదులలో మరి ముఖ్యముగా తడిగల స్థలములయందుండును.

ఈనల్లిమెలు సాధారణముగా ఎలుకలపైజీవించుటచేత నావ్యాధి ఎలుకలలో ప్రబలును కనుక ఒక నల్లిమెయందు యెన్నియో కీటకములున్నచో, అవి యేఎలుకను కరచునో ఆయెలుకయొక్క రక్తములో యీపురుగులు నిండియుండును అందుచే నాఎలుకపై జీవించుచున్న నల్లిమెలన్నియు విషదాయకమైనవే ఆ ఎలుకలు కొన్నిగంటలలో మరణించును ఎలుక చనిపోయిన తరువాత దానిపైనుండు నల్లిమెలకు ఆహారము చిక్కకపోవుటచేత దానినివదలి మరియొక జంతువైన చిక్కునోయని నటునిటు తిరుగుచుండును. అట్టి సమయమున మరియొక ఎలుకవచ్చినచో నదియును ఆ చిన్న పురుగులవాతబడి మరణించును లేక మనిష్యియే వచ్చినయెడల „బ్యాసిలస్ పెస్టిస్" గల నల్లిమెలు కరచినప్పుడు ఆక్రిములతురక్తము పలచబడిన దేహములో బడవేయును, యీగతి మనుష్యుని కూడ ప్లేగువచ్చును

నల్లిమెకరచినంత మాత్రమున వ్యాధిగ్రస్తుడు కాలయునా యనుసంశయమును మరియు నెట్టుల ఆక్రిములు మనుష్యుని దేహములో చేరుచోగమనింతము ఒక ఎలుక వ్యాధితో నున్నప్పుడు దానిరక్తమునందు ఆ వ్యాధికిసంబంధించిన కీటకములుండుట పైభాగమునా జీతెలుసుకొంటిమి, నల్లిమెలురక్తమును పీల్చి జీవించుటచేత ఆవిధమైన వ్యాధికలిగియుండును నిజముగా ఈనల్లిమెలు మనుష్యుని కరచినప్పుడు కొంతరక్తము

పిల్లులు, నక్కలు మొదలగునవి కొన్ని కీటకములను భక్షించుచు నష్టపెట్టును. కనుక మనము తెలిసుకొనుటయే ముఖ్యముగ గోరదగినది. అందువలన దేశములో క్రిములద్వారా వ్యాధిని కలుగజేయు ఇతరవిధముగా పిల్లులు, ఉడతలు మున్నగు జంతువులు కూడ ప్లేగును బొందును.

ఎలుకలు చేయునట్టి నష్టములు.

బొంబాయి ఆరోగ్యశాఖవారు దాదాపు ౧౦,౦౦౦ల ఎలుకల సంవత్సరముల చంపుచుండిరి. వారు ఎలుకలను పరీక్షింపగా నొక సంవత్సరమున పైసంఖ్యలో సగము ఆడఎలుకలుండెను. ప్రతిఎలుక సంవత్సరమునకు ఆరుసార్లు ఎనిమిదిపిల్లలను పెట్టుటచేత ఒక ఎలుకకు సంవత్సరమునకు (౪౮) ది ఎలుకలు పుట్టుచుండును. ఇందుచేతనెన్ని ఎలుకలు చంపినప్పటికిన్ని సెల్లయేనవి పండలకొలది పుట్టుచునే యుండెను. వాటివలన గృహములు కనిపెట్టి చంపినను సంఖ్య తగ్గింపబడినది.

కొంతకాలము క్రిందట బొంబాయినగరములో నున్న పత్తుల హైదరాబాదున ధాన్యపు యాంగళ్ళ నిలువచేసినప్పుడు ఒక ఎలుకకు సంవత్సరమునకు నొకరూపాయివంతున (౫౦,౦౦౦౦) ఏబదిలక్షల రూకల నష్టము కలుగించుచుండెను. కనుక బొంబాయివారు ప్రక్కగోడ అనవసరము ముఖ్యమైతే లేకుండునట్లు చేసుకొనిరి.

మన హైదరాబాదు పురవాసులు మిక్కిలి దయాపరులగుటచే ఎలుకలను బోనులలో పట్టి, ఇల్లుపెట్టి పెంచుచున్నారు, ఎంతనష్టమైనను భరించుచున్నారు, కొందరు గృహము విడిచి గట్టు, చెట్టుక్రింద నివసించుచున్నారు. ఏమి వీరి ధైర్యసాహసములు!

ప్లేగు విధములు

ప్లేగు అనేకవిధములుగా వ్యాపించుచున్నది. ముఖ్యముగా బాహ్యము మూడువిధములుగా కలుగుచున్నవి.

1 చలిజ్వరము మొదలగువానిలో రక్తము త్రాగు నల్లి కొన్ని క్రిములను శరీరమునందు జొప్పించును. అప్పుడు నవి మెడ కర్ణమూలములకు వాకిటు ద్వారా గోవిపోబడును.

అప్పుడు అవి ఉబ్బి బాధకలుగజేయును. అగడ్డలు సాధారణముగా గజ్జలయందును, చంకలయందును, కణతలయందును మెడక్రింద బుట్ట కొద్ది కాలములోనే నీరు, గడ్డ ముదిరి నొప్పితో తీవ్రముగా జ్వరము వచ్చును. మరియు కండ్లు ఎఱ్ఱబడును. దీనినే అంగ్లేయమున బ్యూబొనిక్ ప్లేగందురు. ఈరకమైన ప్లేగుచే మిక్కిలి కొద్దిమంది చనిపోదురు.

2 ప్లేగుచే పొందిన సూక్ష్మ కీటకములచే నిండియుండిన గాలిని పీల్చుటవలన ఊపిరితిత్తుల ప్లేగు కలుగుచున్నది. ప్లేగు రోగపీడితుడు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మి వేసినప్పుడు అతని నోటినుండి వెలువడు కీటకములు గాలిలో వ్యాపించును. అట్టి గాలిని పీల్చినవారికి ఈ వ్యాధి సోకును. ఎంతెతే వ్యాపించునో

న్నారో వారికి నష్టమేక్కువ కలుగుచున్నది. ఈవిధమైన ప్లేగు మందమారియైనది. ప్రథమ అనేక జనులను, ముఖ్యముగా స్త్రీలను గొనిపోయెను. రోగి దగ్గరనుండు వారికి కూడ హానికరమైనదే కనుక కడుజాగ్రత్తగా నుండవలయును. రోగి వుమినోటి బొందవలయును. ముందు దానిని తగురీతిగా వనగా కారుబాలిక్ లోషన్ మొదలగునవి కలిపి సంహారించవలయును.

3. శరీరమునందు మిక్కిలి కీటకము లుండుట చేతనైనను లేక ఒకేసారి క్రిములు రక్తనాళము ప్రవేశించుట చేతనైనను విషపదార్థము పుట్టినట్లు రక్తములోనున్న ఆహార పదార్థములను ధ్వంసముచేయును. అందుచే మనుష్యులు అతిశీఘ్రముగా నవగా (౨౪) యిరువదినాలుగు ఘంటలలోగా మరణింతురు. ఇటువంటి వ్యాధినుండి అనేకులు చనిపోవుదురు. దీనినే అంగ్లేయమున సెప్టిసీమిక్ ప్లేగు అందురు.

మిగతవిధముల ప్లేగులుకూడ మానవునిటునను కాని అవి హైదరాబాదులో అంతగా హానికరమైనవి కావు.

ప్రజలకర్తవ్యము మఱియు ముందుజాగ్రత్తలు.

హైదరాబాదు వాసుల యదృష్టమున కొంత ప్లేగు వారికెడబాయలేక ఎప్పటినోరయొక పట్టణమున కాపురము చేయుచునే యున్నది. శ్రీనిజాంప్రభువుగారి ప్రజ్ఞావిశాల రాజ్యపరిధిలో కాని మిక్కిలి లాభము కలుగలేదు. లాభము కలుగకపోవుటకు ప్రధానకారణము. అనిరోగ్యమున వైద్యశాఖవారిచే నిర్ణయింపబడిన నియమముల ప్రకారము ప్రవర్తించక వుండిననే ఎప్పటియట్లు యుండును.

కనుక ప్రతి మనుష్యుడు క్రింది పద్ధతులను గమనించి దేశమునకెంతో మేలుచేసిన వారగుదురు

1 ఎప్పుడైనను నొక ప్లేగు వ్యాధిగ్రస్తుడు ఉండినచో నప్పుడే వైద్యశాఖవారికి తెలుపవలయును మఱియు వారిచేత తగు సహాయములు పొందవలయును వారు చెప్పిన ప్రకారము నడుచుకొనవలెను

2 ఎలుకలను బోనుల మూలముననే విషప్రయోగమునగాని చంపి కాల్చవలయును గృహమునందు రొమ్మ్చటను ఎలుకలు ఉండగూడదు మఱియు గృహము చూచి ఎలుకలను చోటు యివ్వకుండునట్లు రంధ్రములు మూయవలయును గోడలలోనున్నగా యున్నచో ఎలుకల ప్రవేశమగును.

3, ఎలుక చచ్చినవెంటనే దానిపైన కొంచెము మట్టి నూనె పోయవలెను తరువాత గడ్డివేసి కాల్చివేయుడు అట్టి ఎలుకలను చేతులతో ముట్టరాదు.

4. వివిధ మందులతో ముఖ్యముగా కిరసనాయిల్ సిల్ఫ్ గృహమంతయు శుభ్రపరచవలయును. బట్టలు ముడ్డలగునని వాడుక పెట్టరాదు జముకానాలు మఱియు విస్తరములు యెండలో నువ్వులేసుకొని చేయవలెను. ఇవి అరవై యున మందులు ఈ క్రింది గుణము లను పొందియుండవలెను

ఇవి స్థూల యినుక దళ్ళగా యుండవలెను గడ్డిగాని రాళ్ళగాని నెగ్గుట ఉండకూడదు బట్టలు వేయుటకు నుండునట్లు యుండవలెను.

మఱియుభూమి వల్లనకే ముందే వాటిని తీయవలెను. బట్టలను ఘంటకు, ఇరువదినాలుగు ఘంటలకు త్రిప్పి వేయుడు.

5 ఎలుకలు పడగానే గృహము వదలి తగు లోకద్రవ్యములచే పైనాసమున బసచేయుడు. కాని తను గ్రామము వదలి మరొక గ్రామమునకు వెళ్ళరాదు. అట్లుచేసినచో ప్లేగును లేని గ్రామమున ప్రవేశపెట్టిన వారగుదురు. అందుచే ప్లేగు సోకిన ఇళ్ళ నివసింపరాదు.

6. టీకాలు — ప్లేగు ప్రారంభము కాగానే, హైదరాబాదులో ప్రసిద్ధికెక్కిన హాఫ్కిన్ గారు కనుగొనిన మందును టీకా వేయించుకొనవలయును ఇది చాల లాభకరమైనది. టీకాలు వేసుకొన్నచో సాధారణముగా ప్లేగంటదు, వారిలో ౧౦౦కి ఒకరు మరణింతురు. మఱియు టీకాలు వేసుకొనని వారలలో ౧౦౦కి ౭౦ మందివరకు చనిపోవుచున్నారు టీకాలు వేసుకొనిన బలహీనులగుదురని గాని మఱియేజబ్బులైనను వచ్చునని నమ్మకము మరి యుండదు కాని కొందరు తెలియనివారు వేలకొలది మూకలు వ్యాపింపజేయుచున్నారు

7. గ్రామమంతయు పరిశుభ్రముగా నుంచవలెను. పీలాడి గుడిసెలు పడగొట్టవలెను. మరికి వాళ్ళలు శుభ్రముగా నుంచవలెను ఎలుకలకు నివాసస్థలమగు రంధ్రములు మూయుడు

8 టీకాలు వేయుటగాని, రోగులకు మందులుగాని యిచ్చుటకు వైద్యులను అడిగినచో, ఉచితముగా నిచ్చెదరు కనుక వారిచేత లాభము పొందుడు.

9 గృహములలో ఎలుకలకు ఆహారమునకు వీలులేకుండ శుభ్రముగా నుంచుడు. క్రింద ధాన్యములు పడవేయగాని, గంపలుగాని పెట్టకూడదు. భోజన పదార్థములు ఎలుకలకు అందకుండునట్లు యుంచుడు

10 ధాన్యపు అంగళ్ళు గ్రామమునకు బయట వుండవలెను.

11. శుభ్రమైన స్థలమున మంచముపై పరుండుడు.

12 ప్రతి పనుండినచో డాక్టరు మల్లన్న గారు చెప్పిన ప్రకారము నడిచినగాని ముట్టుకొనరాదు.

ఇట్టి ఘోరరోగములకు చాలవరకు కారణము అజ్ఞానము, నిరక్షరాస్యతయు, పరిశుభ్రత లేకపోవుటయు. ఇట్టి సమయమున ధనికులైనట్టి పురవాసులు వైద్యశాలలకు సాధ్యమైనంత సహాయము చేయుట, ప్రజలకు ఆరోగ్యసూత్రముల బోధించుట మొదలగునవి చేయవలెను

ఎలుకలు ఎంతకాలము ఉండునో అంతకాలము ప్లేగు తప్పక ప్రవేశించును అందుచే పురుషులు వెలుపల నివసించుచు మందిరములో ఆరోగ్యమునకు సంబంధించిన విషయములు మరియు దాని తప్పించుకొను విధములను తెలుపు పుస్తక రూపమున ప్రకటించినచో ఉచితముగా పంపిణీ చేసినచో చాలమంది ప్రాణములు రక్షించబడును. ఇట్టి సహాయము ప్రభుత్వమువారు చేసినచో అనేక మేలు కలుగును.

ప్రభుత్వమువారు ఈవిషయము గమనించి తగు చర్యలు తీసుకొన్నచో ప్లేగునుండి ప్రజలను రక్షించవచ్చును

దాసరి ఆదినారాయణ

ఎం. ఎ. రెడ్డి

కలగూర గంప

శౌర్యమే హిందూ సంఘమును రక్షించును.

టి. ఎల్. వాస్వానీగారు ప్రాత సుక్కూరు నగరమున (సింధు) శ్రీ శ్రద్ధానందస్వామి చిత్రపటమును బహిరంగ పఱచు సమయమున నిట్లు నుడివిరి:—

"శాంతి సుఖముల బోధకాదు, శ్రీకృష్ణ బోధ నమ్రతల గణనకాదు; కేవలము సమాధానము కాదు, శౌర్యమే హిందూ సంఘమును రక్షించును. బ్రహ్మదత్తుడు కాశీదేశపు రాజు. శత్రువులు తన దేశముపై దాడి వెడలిరి. తానొక తేజముగ నొక్క రణరంగమునకు బయలుదేరెను. శత్రు సైనికులు తనపై రాళ్లు రువ్వులు విసురుచుండుటచే ఏనుగ నగరద్వారము వఱకే వెనుదిరిగెను. అట్టి సందిగ్ధ సమయమున గజశిక్షకుడు దగ్గఱకేగి "మహారాజా! నీవొక శూరుడవు. శూరునివలె ప్రవర్తింపుము. కోట ద్వారముల ఛేదింపు"మని గంభీరముగ బోధించెను. అంత నా మత్తేభము నూతన తేజముతో కోటను దాకి, ద్వారముల ఛేదించెను. బ్రహ్మదత్తునకు విజయము లభించెను. మీకు, మీ మూలమున నీ దేశమందలి హిందూ సోదరులందఱికి నే నానందముతో చెప్పునదిది "మీరు బలహీనులు కారు. మీరు వీరవంశముల యొక్కయు ఋషీశ్వరుల యొక్కయు పుత్రులు. మీలో శౌర్యము దాగి యున్నది. అది మరొకరి మూలమున బంధింపబడియున్నది. దానికి విమోచన నొసగుడు. మీ యందును, మీ భావి యందును నమ్మిక గలిగియుండుడు, సత్యమునకు కట్టుబడియుండుడు. దీని వలన మీరు హిందూ ధర్మమును విశ్వ వ్యాపకముగ సంరక్షించగలిగిన వారగుదురు."

విద్యపై భారత ప్రభుత్వపు వ్యయము.

మోడర్న్ రివ్యూ మాసపత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

ఒక అమెరికను అధికారి 1924—5 సంవత్సరపు భారతీయ విద్యా శాఖ లెక్కలు పరిశీలించి, అన్ని తరగతుల వారి కొఱకు, అన్ని విధముల విద్యపై భారత ప్రభుత్వమువారు సంవత్సరమునకు ప్రజలలో నొక్కొక్కనికి 10 సెంటుల కంటె తక్కువ, అనగా సుమారు 5 అణాలు వ్యయపఱచుచున్నారు. ఈ సందర్భమున అమెరికాలో ఏటకు 16¼ డాలరులు, అనగా 50 రూపాయలు ఉన్నత పాఠశాలల (పబ్లిక స్కూలు) కొఱకే ఖర్చు పెట్టుచున్నారు

చైనా దేశములో వృత్తివిద్య.

ఇంటర్నేషనల్ లేబరు రివ్యూ చైనాలోని వృత్తివిద్య గూర్చి ఈ క్రింది యంశముల ప్రకటించుచున్నది:—

1904 వ సంవత్సరమున ప్రభుత్వమువారు యాజ్ఞ చే, దేశము యొక్క ఆర్థిక, వాణిజ్య సంపదల, నభివృద్ధి పఱచుటకై ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యాలయములను స్థాపింపబడెను. ఈ యాజ్ఞవలననే కొలది కాలమునకే శాగిర్దులకు (apprenti ceship) బదులును, పారిశ్రామిక విషయబోధకుల శిక్షణకొఱకు బోధనాలయములు స్థాపింపబడెను. 1921వ సంవత్సరమున వృత్తివిద్యా పాఠశాలల సంఖ్య 719 మైయుండెను. 1922 వ సం॥ వరకు సంఖ్య 1209 యయ్యెను. ఇటులనే నానాటికి నీసంస్థల సంఖ్య హెచ్చుచున్నది. ఇంతేకాక సర్కారు రైల్వేలలో పనిచేయుచున్న 80వేల సామాన్యపు కూలివాండ్రకై ప్రత్యేక పాఠశాల లేర్పఱుప బడెను. ప్రాథమిక విద్యయు, వృత్తివిద్యయు నొసగి పనివాండ్రకు శౌర్యశాలలును, నైతిక జీవనమును పెంపొందించుట ఈ పాఠశాలల యాశయము.

"శౌర్మికుల వయస్సు ననుసరించి విద్య నేర్పుదురు. 40 యేండ్లు దాటినవారు చదివారిపు ఉపన్యాసములకు పోవుదురు. 40 సం॥ల వారు తమ పని ముగిసిన వెనుక ప్రతిదినము ప్రత్యేక విషయముల గూర్చి శిక్షణ బడయుగలరు. బాలికలకును, యువకులకును సామాన్యపు విద్యయు, వృత్తివిద్యయు నొసగుదురు.

నాగమునకు 10 లేక 12 గంటలు చొప్పున వివిధ బోధలు జరుగును. ఈ సంస్థలలో శిక్షణ బడయుచున్న పనివాండ్ర సంఖ్య నాలుగు వేలకు మించియున్నది."

విద్య పవిత్రమైన విజ్ఞానము నొసగవలెను. లేక అధమ పక్షము కడుపునిండ అన్నమునైన నొసంగవలెను. కాని మన విద్యావిధానము వలన నేదియు లభింపదు.

బాల్య వివాహములు

స్త్రీ ధర్మ పత్రిక యిటుల చెప్పుచున్నది.

పాంటంకు ప్రభుత్వ బాల్య వివాహముల నిషేధించుచు అట్టి ఆజ్ఞాపత్రములను రాష్ట్రమందలి న్యాయమూర్తుల కందజేసెను. 18 ఏండ్ల ప్రాయములోగా నే బాలుడును వివాహమాడుటకు వీలులేదు. 16 వత్సరములకు లోబడిన కన్యయు పెండ్లియాడ వలనుపడదు. ఇంతియే కాక చైనా జాతీయ మహాసభ పురుషులతో బాటు స్త్రీలకు గూడ సమానమగు రాజకీయ, ఆర్థిక, విద్యా విషయిక హక్కులుండవలెనని తీర్మానించెను

ప్రాచ్యదేశము లన్నిటికంటె నధమ స్థితి యందున్న చైనా మేలుకొనినది కాని భారతదేశమింకను నిద్రించు చున్నది.

భారతీయ చిత్రకళ

శ్రీయుత శ్రీ మద్దిలపాటి వెంకటరత్నము గారు ఆంధ్రభారతిలో నొక ప్రశంసనీయమగు వ్యాసమును వ్రాసియున్నారు. అందు ప్రాచ్య చిత్రకళా లక్షణము గూర్చి ఈ యంశముల తెలుపుచున్నారు.

భావమునందు మానసిక ప్రవృత్తుల నిరూపించుట పాశ్చాత్య చిత్రకారులు బాహ్య ప్రకృతికంటె ప్రాకృత ప్రకృతి నిరూపణమునందె యెక్కుడు శ్రద్ధ వహించుదురు. బాహ్య ప్రకృతిని వారు నిరూపింపలేరనికాదు. కాని ఒక్కొక్కప్పుడు మానసిక భావపోషణకొఱకు బాహ్య ప్రకృతిని దవనమును విరమించెదరు.

బాహ్య-మానసిక ప్రవృత్తులలో మానసిక ప్రవృత్తికే అధిక్యత నిచ్చెదరు. ఇందులకు రోగబుద్ధుని ప్రతిమయే ప్రబలతర నిదర్శన మగుచున్నది.

* * * *

బుద్ధుడు నిద్రాహారముల త్యజించి సర్వోత్కంఠ సంకల్పుడై మోక్షమార్గమును సాధించుచుండెను. అతని దేహము శుష్కించినది. పంచప్రాణములలోనే యొక ప్రాణరము మిగిలియున్నట్లుండెను. శరీరమునందలి ఎముకలు, నరములు లెక్కించుటకు సాధ్యమగు గలుచున్నది.

పాశ్చాత్య చిత్రకారు డీ మూర్తిని చిత్రింపవలసి వచ్చిన యతడు బుద్ధుని బాహ్య స్వరూపమును చిత్రించుటలోనే తన నంతా సాధించి పాండిత్యమును ప్రదర్శించుచుండెను. కాని ప్రాచ్యశిల్పి బుద్ధుని మానసిక శుద్ధ సాత్విక ఆనంద భావనిరూపణయందు తన ఆలోచన నడిపి నిర్వహించెను

అందగాడు డయిననేమి? కురూపి యైననేమి? పాపి గా యైననేమి? కొండొయిననేమి? మలిమ్మడైననేమి? చెలిమి కాడైననేమి? ఇట్టి విశేషములు బాహ్యలేదా పోటీకి మును తెల్పును. కాని ప్రాచ్యశిల్పి యాపిరించిన బహిర్గత దేహచిత్రిక గాదు అంతర్గత హృదయభావము. కనుకనే యాతడు బాహ్య ప్రకృతి నిరూపణమును నిరసించినాడు—సంపూర్ణముగా నిరసింపలేదు. కాని ప్రోత్సాహ దేహకాంతిని తెచ్చిపెట్టి దానికి సహితము నిర్మలత్వము నిచ్చినాడు. ఇంక ముఖమునందు అతని ప్రయత్నము సఫలమైనది. నిర్మలానంద తన్మయత్వ నిమీలిత నేత్రముల మధ్య బుద్ధుని తపస్సు—దీక్ష—సాత్విక సంకల్పము బహిర్గత మగుచున్నది.

చందా దారులకు సూచన

—

ముఖ్యముగ గమనింపుడు.

—

ఈవారములో చందాలియ్యని వారికి వి. పి. లంపుచున్నారు. వి. పి. లు కార్డులపై వ్రాసిపంపకుడు. ఎవరికి అందిన వెంటనే చందాదారులు పెంపా నిమిత్తము చెల్లింపగలరని ప్రార్థించుచున్నాము. పత్రికకు బదులుగా కార్డుపంపకుడు. అవశ్యభావింపక వి.పి. లను చెల్లింపగలరు.

వార్తలు

పుష్పవృక్షలతాప్రదర్శనము.

ప్రమదావన పుష్పసంచయ ప్రదర్శనము కోఠిలోని ఉదక మండలమునుండి గవర్నమెంటువారు వెళ్లిపోవుగా జరుపుటకై లీలోద్యాన కృషిసంఘమువారు ఏర్పాట్లు చేయుచున్నారు.

నాగపూరు సత్యాగ్రహము.

నిన్న రాత్రి జరిగిన బహిరంగ సభలో సుభాష చంద్రబోసుగారికట్టి షరతులులేక విముక్తుల చేయబడినందుకు వారి నభినందించుచు తక్కిన వారుగూడ విముక్తుల చేయబడువరకు సత్యాగ్రహోద్యమమును నడుపవలెనని తీర్మానము గావింపబడెను.

గత రాత్రివరకు రిపబ్లికను పక్షము వారిలో ౧౬౦౦౦ యుద్ధభటులు అరెస్టుచేయబడిరనియు ఏబదివేలరులు ... పైగానే చేరిరనియు రిపబ్లికను పక్షనాయకుడు ఆవారీ గారు తెల్పుచున్నాడు. మరియు తన యుద్ధమునకు భిన్నముగా మాట్లాడినట్టిగాని వ్రాసినట్టిగాని నాయకులను ఎట్టికా సంహారములను తీవ్రముగా శిక్షించవలెనని అతడు బెదిరించుచున్నాడు. కాలము మారిపోయినది. శివాజీయొక్క శిక్షాపద్ధతులనే అవలంబింపవలెను. కావున నాకు భిన్నముగా మాట్లాడినట్టిగాని వ్రాసినట్టిగాని ప్రతివానికిని ౬ నెలల కఠినశిక్ష విధింపవలెనని నేను తీర్మానించవలసియున్నది" అని అయన తెల్పుచున్నాడు.

మరియిద్దరు వీరులు జైలుకు కేగుట.

నాగపురమునందు ఆయుధ శాసనభిక్షాకారులం చినదులకు పుంజోత్తమ లక్ష్మణసింగుగార్లు అరెస్టయిరి. వెంటనే న్యాయమూర్తిగారు ౧౫ రోజుల శిక్షను విధించెను.

సుభాసు బాబు తలిదండ్రుల మాటలు.

పర్ సిటిచన్న సర్జన్ డాక్టరు ... జబల్పూరు డాక్టరు సుశీల చంద్రబోసుగార్లు సుభాసుబాబుగారి ఆరోగ్యమునుగూర్చి కట్టుల ప్రకటించిరి. జ్వరమును ఇతర లక్షణములందు మార్పేదియు లేదు. జ్వరకోపము తగ్గిన విషయము నిర్ధారించుట లేదు. పూర్తి తేదీలను నిర్ణయించుటయు ఆయనకు బాధించుచున్నవి. తలిదండ్రుల మాచిన తరువాత బోసుగారి యుత్సాహము ఇనుమడించినది.

దేహమందలి యుష్ణము తగ్గకున్నను రాత్రి సుఖముగా గడపిరి. పగలంత విశ్రాంతి గైకొనిరి. నేడు పూర్తిగా వారి తలిదండ్రులు వచ్చిరి. నేడు ఉత్సాహముతో నున్నారు. రాష్ట్రమంతటినుండి ఆశీర్వాదములు నమస్కారములు వచ్చుచున్నవి. బహిరంగసభలు గావించి గ్రామములందు సైతము తీర్మానములు గావించుచున్నారు.

దేవాలయములో హిందువులను హింసించుట

నైజాము రాష్ట్రమునందలి పర్భణీజిల్లా ... గ్రామంలో చైత్ర పూర్ణిమనాడు జరుగుచున్న భైరోబా యుత్సవసందర్భమున ఒక హిందూదేవాలయము కొందరు మహమ్మదీయులు అపవిత్రముగావించి హిందువులను దీన్ దీన్ అనుమని బలవంతపరచిరట. అట్లననివారిని చావమోదిరి. ఒక మిఠాయి వర్తకుడు వ్యాపారక మిఠాయి పెట్టినందున ఆ తుంటరులు వానిని చావమోదిరి. షాపు లూటీచేసిరి. అంత వారు షాపులపై కొంత మొత్తము విధించి వసూలు చేసికొని పారిపోయిరి.

అలీబాగు పన్నుల నిరాకరణము

అలీబాగులో జరుగుచున్న పన్నుల నిరాకరణ కారణము యుద్దేశ్యములగూర్చి విచారింపగా ఈ దిగువవిషయములు తెలియవచ్చెను. అలీబాగులోనీయుద్యమమును ధారవాడ నివారణ సంఘమువారు నిర్వహించుచున్నారు. పన్నుల హెచ్చించు ప్రయత్నము ప్రతిఘటించు సంఘమని దీనికేమకర్థము. పన్నుల యందిటీవల కావింపబడిన హెచ్చుదలను మాత్రమే చెల్లింపరాదని వీరు ప్రచారము చేయుచున్నారుగాని పూర్తిగా పన్నుల నిరాకరింపుమని చెప్పుటలేదు.

సెటిల్మెంటు ౧౯౩౯ జూలైలో అమలులోనికి వచ్చెను. పన్నుల హెచ్చింపరాదని ప్రజలు అనేక విన్నపముల ప్రభుత్వమునకు పంపిరి. ఫిబ్రవరి ౧౦, ౧౯౩౯ తేదీన ప్రజలు గవర్నరు గారికి తమ కష్టముల నివేదింపగా ఆమొరలు వారు వినలేదు. భూమి శిస్తుల గుఱించి శాసన మొసరచుటకు ఇటీవల నొక యుపసంఘ మేర్పడెను. వారి నివేదికయు దానిని ఆమోదించుచు ప్రభుత్వము గావించిన యుత్తరువును ఇటీవల ప్రకటింపబడెను. ఉపసంఘము సూచనల ననుసరించి శాసనము గావించునవరకు శిస్తు రేట్లను హెచ్చింపరాదని బొంబాయి శాసన సభవారు తీర్మానము గావించిరి. ఏప్రిలు ౩ వ తేదీన ధారవాడ నివారణ సంఘమువారు అధిక శిస్తును చెల్లింపరాదను యుద్యమమును ప్రారంభించిరి. ఇదివరలో అలీబాగు తాలూకాయందు శిస్తువసూలు మొత్తము ౨౫౦౦౦౦ రూపాయలు. రీసెటిల్మెంటు హెచ్చింపు ప్రకారము ఆ తాలూకా ౩౩౩ వేల రూపాయలు చెల్లింపవలసి యున్నది. అనగా ౮౩ వేల యధికము. ఇందు మాఫీలతో ... లోనే యుద్యమ ప్రారంభము గాకముందే వసూలయ్యెను. ఇందు లోకల్ఫండు సెస్సు కూడ చేర్చబడెను. మొత్తము మీద ప్రజలు మామూలు రేటునే చెల్లించిరిగాని అధికము చెల్లింపలేదు. అధిక సెస్సులో కొంతభాగము సర్కారుకు ప్రజలు మిగిలినదాని నియకున్న చాలునని సంఘమువారు తెల్పుచున్నారు. అది నిజమని భావము తెలియగలదు.

హెచ్చు రేట్లను వసూలు చేయుటకు ప్రభుత్వమువారు వారంట్లిచ్చి జప్తుచేసి తీసుకొనిపోవలెనేగాని ప్రజలు స్వయముగా ఇవ్వరాదని సంఘమువారు తెల్పుచున్నారు. ఇంతవరకు వేయిమంది పన్నులను నిరాకరించిరి. ఈ సంఖ్య అంత స్వల్పమని పరిగణింపరాదు. మొదటి వాయిదాలే అంతయు కొందరు రయితులు చెల్లించిరి. ఉద్యమము చాల ఆలస్యముగ ప్రారంభింపబడినది. ప్రభుత్వము ప్రజలనుండి వసూలు చేయుటకు అధికారులన్ని విధముల ప్రయత్నించుచున్నారు. రైతులు లొంగుటలేదు. ఇంతవరకు లాండు రెవెన్యూకోడు ౧౫౩ సెక్షను క్రింద ౫౦౦ నోటీసులు జారీచేయబడెను. వారంట్లు పంపబడెను. కాని వారంట్లు మాత్రమేమియు ... జప్తు చేయుటకు వీలైనది ... ధారవాడ నివారణ సంఘము ప్రముఖులు.

... గారి సామానులు వేలము వేయబడునని ప్రకటింప బడెను. అలీబాగు పురపాలక సంఘాధ్యక్షుని సామానులు ౨౨ వ తేది వేలము వేయబడునని ... సూచనలు ప్రభుత్వము వారు ... ప్రకటింప బడెను. (అసంపూర్ణము)

గోలకొండ పత్రిక
ప్రభవ నామ సంవత్సర వైశాఖ ౫
బుధవారము

ఆరవ నిజాం రాష్ట్ర సంఘ సంస్కార మహాసభ.

ఈ మహాసభ హైదరాబాదు నగరము నందు అమర్దాదు నెల యొక్క మొదటి వారమున జరుగునను వార్త ఇందుకు ముందే ప్రకటింపబడియుండుట పత్రికా పాఠకులకు విదితమైయున్నది. విఖ్యాతవంగవిదుషీమణియగు శ్రీమతిసరళాదేవిగారిందునకధ్యక్షురాలుగనుండ నంగీకరించుట ఎంతయు ప్రోత్సాహకరముగ నున్నదనియు సభ కొరకు నిర్ణయింపబడిన ౨౭, ౨౮ అమర్దాదులు బక్రీదు సెలవులగుట వలన స్థానికులకును, ముఖ్యముగా జిల్లాల వారికిని ఎంతయు అనుకూలముగా నున్నదనుట నిస్సంశయము. ఆహ్వాన సంఘ కార్యదర్శిగారు చేసిన ప్రకటనమును బట్టి చూడగా, పరస్థలముల నుండి వచ్చు వారికి వలయు ఏర్పాటులును క్రమముగా జరుగును కనుక ఈ సమావేశమునందు నిజాం రాష్ట్రవాసులందరును కడు ఉత్సాహముతో పాల్గొనుట అవశ్యమని సూచించుచున్నాము.

హైదరాబాదునందు జరుగుచున్న యుద్యమములన్నిటియందును మన మహారాష్ట్ర సోదరులు అగ్రగాములై పనిచేయుచున్నారు. రాజకీయ సాంఘిక, నైతిక విద్యాది ప్రతివిషయమునందును, వారే స్థాపకులు; వారే పోషకులు; వారే నిరుపమానముగ సేవచేయువారు: వారే ఎక్కువ ధనము వ్యయము చేసి దేశీయులందు ప్రబోధము కలిగించుచున్నవారు. గడచిన ౨౫ సంవత్సరముల కాలములో ఈ నగరమున ప్రజాహితజీవనమును పరిశీలిస్తే, దాని నింతవరకు పోషించిన గౌరవము, మహారాష్ట్ర సోదరులకు ముఖ్యముగా నాయక రత్నములగు న్యాయమూర్తి పండిత కేశవరావు, వామన్ నాయకు గార్లకు చెందవలసి యున్నది. వీరే సంఘ సంస్కారోద్యమమునకును స్థాపకులు, పోషకులునై ఆరవ మహాసభ వరకే సమున్నతముగను గొనివచ్చి దేశీయుల కృతజ్ఞతకు పాత్రులై యున్నారు.

దురదృష్టవశమున నిజాం రాష్ట్రములోని యాంధ్రులలో ప్రజాహితజీవనావశ్యకత తగిన విధముగ పెంపొందుటలేదు. ఇందునకు గడచిన (౫) సంఘసంస్కార మహాసభలే తార్కాణములు. మొదటి మూడుసభలును నాందేడుజిల్లాలో జరిగెను; కనుక తెలుగువారికి వానిగూర్చిన సంగతులే తెలియవని చెప్పవచ్చును. నాల్గవసభ హైదరాబాదునందు ౧౩౩౭ ఫసలీలో ఆచార్యకర్వే గారి అధ్యక్షతక్రింద జరిగెను. ఆసభలో ఆంధ్రయువకులు కొందరు పాల్గొనుటయు, మహాసభలో ఉపన్యసించుటయు మేమెరుగుదుము. ఆసభలో నాంధ్రులకెట్టి ప్రాముఖ్యతయులేక పోవుటచేతనే కొందరందునకు చింతిల్లి ఆంధ్రులలో ప్రబోధములేకపోవుటయే అందునకు కారణముగ దలచి యట్టిలోపమును క్రమముగ తొలగించుకొన కృతనిశ్చయులై సభయొక్క మూడవనాటిరాత్రి (వైశాఖ ౧౩౩౭ ఫ) ఎనిమిది ఘంటలకు కే. సీతారామారావు హైకోర్టువకీలు గారియింట సభచేసి హైదరాబాదు నగరమునందు మొట్టమొదట ఆంధ్రజనసంఘమును స్థాపించి, తరువాత ఆంధ్రోద్యమమును ఆంధ్రజిల్లాలందు ప్రాకి చిరయశము నొందగల్గిరి.

తరువాత గుల్బర్గాలో జరిగిన మహాసభయందును పలుఆంధ్ర జిల్లాలనుండి యువకులు వెళ్లినమాట నిజమేకాని ఆసభయందైనను వారిసంఖ్య దేశమునందున్న ఆంధ్ర జనసంఖ్యనుబట్టి చూచినచో తృప్తికరముగా నుండలేదు. వచ్చినవారైనను మాధ్యమిక స్థితి యందుండిన యువకులు. గొప్ప ప్రతిష్ఠ గలవారు గాని వయోవృద్ధులు గాని అందు కాన్పించలేదు. వివాహ నిర్బంధక సంఘమునందును వారిసంఖ్య చాల లోపించి యుండెను. సభలో నుపన్యసించిన వారెందరుండిరో, వేరేమేల! ఇంతవరకు సంఘ సభలను మహారాష్ట్ర సంఘసంస్కార మహాసభ లనదగి యుండినవి కాని నిజాంరాష్ట్ర సంఘ సంస్కారసభ లనిపించుకొనుటకు అర్హములుగా నుండలేదు. అందునకు కారణము మహారాష్ట్ర సోదరుల పక్షపాత బుద్ధి కాదు. ఆంధ్రుల యుపేక్షా భావమే యని నొక్కి వక్కాణింపగలము.

రాబోవు మహాసభలో సుప్రసిద్ధురాలును అఖిలభారతవర్ష ప్రాముఖ్యతగల శ్రీమతి సరళాదేవి అధ్యక్షురాలు. ఉపన్యాసములు రెండు విధముల హిందీభాషయందే యుండ గలవు. ఈ విషయమున శ్రీదేవి గారికి సూచింప బడినదియు మాకు తెలిసినది. కనుక కార్యక్రమము ఎక్కువభాగము హిందీ భాషయందే జరుగవచ్చును. మన రాష్ట్రము నందు హిందువులు నాల్గు తరగతులుగా నున్నారని చెప్పవచ్చును. ౧. మహారాష్ట్రులు ౨. ఆంధ్రులు ౩. కర్ణాటకులు ౪. ఉత్తర హిందూస్థానమునుండి వచ్చి మన రాష్ట్రమున స్థిరనివాస మేర్పరచుకొనినవారు. వీరందరకును హిందీభాష బాగుగనె తెలియును. ప్రజా సామాన్యమునకును బోధగ నుపన్యాసములు ముఖ్య తీర్మానములపైన మహారాష్ట్రము, తెనుగు, కనడములందు కూడ నుపన్యాసములు జరిగినచో అందరకును ఉత్సాహప్రదముగ నుండగలదు. కనుక దేశీయులందరును ఈ మహాసభయందు ప్రతినిధులుగా ఎక్కువ సంఖ్యలో చేరి జయప్రదముగా జేయుట ధర్మము.

హైదరాబాదు నందును జిల్లాలందును ఎన్నియో కాలేజీలును, ఉన్నత పాఠశాలలును కలవు. వానిలోనియాంధ్ర విద్యార్థులీ మహాసభయందుచేరి తోడ్పడ వలయును. ఆంధ్ర న్యాయవాదులు పూర్వమువలె నిది ఎవరియింటిలోని పెండ్లియోయని తలంచక, మన సంఘమునకు దీనిని ముఖ్యమైనదిగా భావించి ఈమహాసభ యెడల అభిమానము వహించవలయును. ఉద్యోగస్థులగువారును, చిక్కులులేని ఈ సాంఘికోద్యమమున శ్రద్ధగొని ముందంజవేయుట యుచితము. పలుమాటలేల? నిజాంరాష్ట్రాంధ్రులందరును ప్రతినిధులుగనో ప్రేక్షకులుగనో ఆహ్వానసంఘ సభాసదులుగనో దీనచేరి తమ యుత్సాహమును వ్యక్తపరచ వలయును. ఈ మహాసభ జయప్రదముగ సాగునుగాక!

పిక్టోరియల్ హైదరాబాదు.

పై పేరనొక చిత్రపట సంపుటమును కలిగించు నుద్దేశముతో ఆంధ్ర యువకులును, విఖ్యాత సేవా పరాయణులును శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజుగారు తమ వృత్తాకాంత ముద్రాలయము పక్షమున వెలువరించిన ఇంగ్లీషు భాషయందలి వివేచనమును అందికొంటిమి. ఇది నిజముగ గొప్ప కార్యమే. దీనియందు పటములు (గొం[illegible] కు శోభించు నాణెమున్నది. ప్రతి [illegible] ముకు సాక్ష్యము సర్వ[illegible] బడగలవు. ఈ పటములలో నాల్గు భాగములుగ [illegible] (౧) రా[illegible] ములోని గొప్పవారు (౨) చారిత్రిక స్థలములు (౩) దేవాలయములు (౪) [illegible]

క్షేత్రములు. డబల్ డెమ్మి సైజున (౮"+౧౧") సంపుటము ప్రకటితమగునని నివేదికయందు కలదు. ఉద్యోగ ప్రియులగు పై ముద్రాల యమువారు, దేశీయులను రాజపోషకులు గను (రు ౫౦౦ లు), పోషకులుగను (రు ౨౫౦), అభిమానులుగను (రు ౧౦౦) ఉం డుట కంగీకరించి ఈ యుద్యమమున తోడ్ప డ వేడుచున్నారు. ఆంధ్ర యౌవనుని ఈ యుత్సాహము ప్రశంసార్హము. దేశీయుల సహాయమునకు వీరు పాత్రులై యున్నారని సూచించుచు, మామిత్రులగు శ్రీకృష్ణ స్వామిగారి నీమహోద్దేశమునకు గాను అభినం దించుచున్నాము.

స్థానిక వృత్తాంతములు

సీమ ప్రయాణము

౧౫ తేదినాడు నవాబు నాజం కోఠి అజాజంగు సాహెబ్‌గారు (౬) నెలల సెల వుపైన సీమకు వెళ్లిరి.

గత గురువారము మేల్ బండిలో ఉస్మానియా విశ్వవిద్యాలయముయొక్క అధ్యక్షులగు మౌల్వీ అబ్దు ర్రహమాను ఖాన్ సా॥ ఇంగ్లాండునకు పయనమైరి. వీరక్కడను కాలేజియొక్క కొత్త యుత్సవమున పా ల్గొనుటకై మన విశ్వవిద్యాలయ పక్షమున వెళ్లియున్నా రు. హైద్రాబాదు బేగంపేట నేషనుల వద్ద విద్యార్థులును విశ్వవిద్యాలయముయొక్క ప్రొఫెసరులును, వీరిని ఉత్సా హముతో వీడుకొల్పిరి. [illegible]

సర్వసేనాధిపతి

నిజాంరాష్ట్రపు సర్వసేనాధిపతియగు మేజర్ జనరల్ సర్ అఫ్సరుల్ ముల్క్ బహద్దురుగారు ప్రభువుగారి సన్మానముపొంది [illegible] నెలల [illegible] ఉదకమండలము వెళ్లిరి

రిజిస్ట్రారు

ప్రభుత్వపు (బాదిహామాలు) యొక్క మది నాను మౌల్వీ అబ్దుల్ ఖలీల్ సా॥ సైన్యశాఖయొక్క సదరుల్ మహాము గారి పర్సనలు అసిస్టెంటు పదవిపైనను ప్రభుత్వ సభయొక్క రిజిస్ట్రారు, మదద్గారు పదవి పైనను అదే కార్యస్థానము యొక్క మంత్రిమండలి రిజ స్ట్రారుపదవిపైనను నియోగింపబడిరి.

రెసిడెంటుగారు

గత శనివారమునాడు ఫి ఆ౨డు ఓ క౦పనివారి [illegible] రెసిడెంటు గారికి నవా బు సాలార్ జంగు బహద్దురుగారు యొూరోపునను బోయిరి

కమిషన్

నారందేడులో నిక్కుఅకును మహమ్మదీయుల కును జరిగిన పోరాటములకు విచారించుటకు గాను (౧) నవాబు హాదీల్ యారుజంగు బహద్దురుగారును, (౨) మిస్టర్ ట్రిన్ త్రిపాఠి (ముదరసా జంక్షన్ కోఠి) గారును (౩) పండిత గిరిధారిప్రసాదుగారును కమిషను సభ్యు లుగా నియోజింపబడినారు.

మొహియుద్దీన్ తాలీమాత్

౧౫ తేదినాడు ఉదయపు మేలులో మౌల్వీ సయ్యద మహమ్మదు హుసేన్ (నాయబు నాజిం తాలీమాతు), డాక్టరు, మౌల్వీ సయ్యద్ అలీ అక్బరు (మొహాతమీము తాలీమాతు బల్దా) గారును సీమకు వెళ్లిరి. వీరు సామ్రాజ్య విద్యా మహాసభకు మన రాష్ట్రమునుండి ప్రతినిధులుగా పంపబడినారు. స్నేహ పైన మిత్రులు వీరిని ఎంతో ఉత్సాహముతో వీడుకొలిపిరి.

అధికారుల మార్పులు

నాందేడు జిల్లా తాలూకదారును పర్భని జిల్లాకును, పర్భని జిల్లా తాలూకదారును నాందేడు నకు మార్చియున్నారు.

ఉపకార వేతనము

ఉద్యోగపదవి నిర్వహించి విరమించిన నవాబు [illegible] జంగు బహద్దురుగారికి [illegible] యిచ్చు విషయము ప్రభుత్వము [illegible] చుచున్నారని తెలియుచున్నది.

న్యాయశాఖ

న్యాయశాఖ మంత్రియగు నవాబ్ అమీన్ జంగ్, బహద్దురుగారు, [illegible] గారి కార్యాలయమును పరిశీలించిరి.

శ్రీవారు [illegible] సర్కారు [illegible] లనుగూర్చి ఆలోచించుచున్నారనియు కొన ప్రభువు గారు రాజ్యమున కొసగజలచిన సంస్కారములు వీరి సహాయమున త్వరలో దేశమునకు లభింపగలవని ము [illegible]

ధర్మవీరుడు

శ్రీ ధర్మవీర వామనరావుగారు ఎం.ఏ మే [illegible] కోర్టు [illegible] ప్రవేశించిన సువార్త [illegible]

పులివేట

ఆసిఫాబాద అద్వాలు తాలూకదారుగారు [illegible] జిల్లాలో పెద్దపులి నొకదానిని చంపిరని ము మూడు నాలుగు నెలల వయస్సుగల పిల్లను సజీవముగ పట్టుకొనిరనియు తెలియవచ్చినది

సెలవు

[illegible] మౌల్వీ అబ్దుల్ [illegible] గారు ౧౫ దినముల సెలవు పైన వెళ్లిరి. [illegible] నియమింప బడలేదు.

ఉపన్యాససభ

గత సోమవారమునాడు సాయంత్రము ౬-౩౦ లకు రెడ్డిబోర్డింగు మందిరమున ఉపన్యాస సభ సమా వేశమయ్యెను. శ్రీయుత [illegible] వెంకట సుబ్బా రావు పంతులుగారు అధ్యక్షత వహించిరి. [illegible] సంస్కారమును గూర్చియు ముఖ్యముగా వైశ్యుల సంస్కరణమును గూర్చియు విఖ్యాత [illegible] సం ఘసేవా పరాయణులగు శ్రీయుత [illegible] సుబ్బయ్య గారును సికింద్రాబాదునందు ప్రజాహిత కార్యము లందగ్రగణ్యతముగ పాల్గొనుచున్న శ్రీయుత [illegible] రావుగారును చక్కగ నుపన్యసించిరి. శ్రీయుత [illegible] మల్ల నరసింహముగారు (మానవ సేవాసంఘ కార్య దర్శి) శ్రీయుతులు [illegible] గారు చేయుచున్న సేవను ప్రశంసించిరి. [illegible] మిగుల ఉత్సాహముగ నుపన్యసించి పైవారి సేవను [illegible] శ్రీయుత [illegible] గారు కృతజ్ఞతా వందనముల నర్పించిరి. సభ ఉత్సాహ ప్రదముగా జరిగి రాత్రి (౮) గంటలకు ముగిసెను.

కళావంతుల సంస్కరణ సభ

నిన్నటిదినము సాయంత్రము (౬) గంటలకు వివేకవర్ధని నాటక శాలయందు ఉపన్యాససభ సమా వేశమయ్యెను. శ్రీయుత గోవిందరావు బి. ఏ బి ఎల్ గారధ్యక్షత వహించిరి. శ్రీయుతులు [illegible] ఈశ్వరు డు, రాఘవయ్య, శ్యామరావు, గుడిసేవ సుబ్బయ్య గార్లు (వీరందరును కళావంతుల కులమునకు చెందిన వారై సర్వోద్ధరణమునకై అవిశ్రాంతముగ పాటుపడుచున్న మహాశయులు) కళావంతుల సంస్కరణ మునుగూర్చి యుపన్యసించిరి. శ్రీయుత రామచంద్ర రావు [illegible] నిజాంరాష్ట్రములో వ్యక్తి [illegible] సంఖ్యలను జూపి ఈ కు లము సంస్కరింపవలసిన యావశ్యకతను నిరూపించిరి. మాడపాటి హనుమంతరావు గారు మొదటి నలుగురు ఉపన్యాసకులు తెలుగున చేసిన ప్రసంగముల [illegible] భాషలో సంగ్రహముగా తెలిపిరి. మానవ సేవా సంఘము (సికింద్రాబాదు) కార్యదర్శిగారు సంఘమునిరికి ఇం గ్లీషున చదివి వినిపించిరి. అధ్యక్షులు కళావంతుల సంఘ ములలో [illegible] కలుగుచున్న [illegible] వివరించి వీని యుద్ధరణమునకు విద్యాధికుల [illegible] అధ్యక్షునికి మానవ సేవా సంఘ కార్యదర్శి శ్రీయుత [illegible] నరసింహముగారు సంఘము పక్షమున కృతజ్ఞతా వందనము లర్పించిరి. రాత్రి (౯) గంటలకు [illegible] ప్రదముగా సభముగిసెను. కళావంతుల ఉద్ధ రణము ఈసభ ముఖ్యమున హైదరాబాదు వాసులగు ఆంధ్రులకును ఆంగ్లేయులకును బాగుగ తెలియ వచ్చె న. ఇది యింతవరకు ఆవసరమై యుండెను. ఆరోగతి [illegible] సంతోషావహము

న్యాయస్థానవార్తలు

(ప్రత్యేక విలేఖరి)

[illegible] అభియోగము

౧౬ వ తేదినాడీ మహేశ్వరోగము [illegible] న్యాయస్థానమునకు (జిల్లా రీబల్దా మూడవ నాజముపెద్ద) వెళ్లియుండిరి. సాధువు గారు కూడ ఎప్పటియట్లు దయచేసియుండిరి. విభూతితో [illegible] [illegible] లలో గాని ఎట్టి మార్పును కనుపడలేదు

సాక్ష్యము ముఖ్యమైనది [illegible] గారు [illegible] [illegible] విచారించిన పోలీసు ఉద్యోగి (ముఖ్తియార్) గారు [illegible] విచారణ జరుగలేదు. [illegible] కనుపడలేదు

మోసము, దొంగతనము నేరములు

[illegible] మహాసభలో ఉద్యోగియై యుండి [illegible] [illegible] విచారణము, మౌల్వీ [illegible] గారు (స్పెషల్ మేజస్ట్రేటు) [illegible] [illegible] జమానతుమీద [illegible] [illegible] [illegible] పనిచేయుచున్నారు.

రాష్ట్రీయ వార్తలు

కళావంతుల సభ.

దక్కన్ మానవ సేవాసమితి పక్షమున 1927 మే నెల ౫1 - తేది సాయంత్రం ౬ గంటలకు నిజాము రాష్ట్ర కళావంతుల సంఘ సంస్కరణ కమిటీ సమావేశము సరోజినీ బాలికా హిందూ పాఠశాలయందు శ్రీయుత యం. రాజేంద్రనాయుడు బి. ఏ. బి యల్ వకీలు హైకోర్టు గారి అధ్యక్షత క్రింద జరుపబడి ఈ దిగువ తీర్మానములు గావింపబడెను.

(1) ఈ కళావంతుల కమిటీవారు, జాతిసౌభాగ్యమునకై, క్లేశములనొందుచున్న సోదరీమణులకు వారిని ఉద్ధరించుటయే ధ్యేయముగా పెట్టుకొనియున్నారు

(2) ఈసభవారు శ్రీ శ్రీ గద్వాల మహారాజ వారి యొక్కయు శ్రీ మహారాణీ వారి యొక్కయు, శ్రీమతి గోలకొండ రాణీగారి యొక్కయు దివాన్ బహద్దూర్ శేట్ రాంగోపాల్ గారి యొక్కయు, శేట్ పిట్టి కేశవ చంద్రయ్య గారి యొక్కయు ఆకాల మరణములను చింతించుచున్నారు, తమ సానుభూతిని తెలుపుచున్నారు.

(3) ఈసభవారు మరల గాంధీ గారి అభీష్టము నెరవేర్చుటకు సెక్రెటరీ ఆఫ్ స్టేట్ కృపారాయభాగ్యము వారికి ఎక్సిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షులుగా నిర్ణయించినందులకు తమ సంతోషమును తెలుపుచున్నారు.

(4) ఈసభవారు యితర జాతివారు తమ ఎల్లరు వేశ్యలని విక్రయించిన కుందుచున్నారు, వేశ్యలు కావలెనన్నట్టి అనుచిత సంప్రదాయమును పరిత్యజించవలెనని నిరంతరము ప్రార్థించుచున్నారు

(5) దేవాలయములందు దేవదాసీలచేత నాట్యము చేయించుట, దేవాలయముల యొక్క పవిత్రతను నాశనము చేయుటయే అగును గనుక ఆ యాచారము దేవాలయములలో నిషేధించవలసినదిగా ధర్మకర్తలను, దేవాలయముల అధికారులను ప్రార్థించుచున్నారు.

(6) వివాహాది శుభకార్యములందు భోగము మేళములను పిలువకుండుటకును, వారి సంస్కరణము కొరకు తోడ్పడుటకును యితర జాతులవారికిన్ని యితర సంఘముల వారికిన్ని, ఈ సభవారు ప్రార్థించుచున్నారు

(7) గాయక మేళముల మరియు ఆటపాటలను నేర్పుచుండు కళావంతుల పద్ధతుల నిర్మూలము చేయవలసినదిగా ప్రార్థించుచున్నారు.

(8) ఇంతవరకుండి కళావంతుల కులమందు వివాహాలు జరిపి వివాహితులు ఐనవారి కుటుంబ కష్టసుఖములను ఓండొరులు తోడ్పడుటను సభవారు అంగీకరించి ఇకముందు అట్టి వివాహములకు తోడ్పడవలసినదిగా ప్రార్థించుచున్నారు

(9) ఈ సభవారు కళావంతుల అభ్యుదయము కొరకు పనిచేయుచున్న సంఘములను నిజాము రాష్ట్రమందలి ఆయా జిల్లాలలో స్థాపించి, యింకను వారి అభివృద్ధికి తోడ్పడవలసినదిగా ప్రార్థించుచున్నారు.

10 ఈ సభవారు పై 1, 2, 3, తీర్మానములను ఆయా సంస్థలకు పంపవలెనని నిర్ణయించిరి.

ఇట్లు
నే. సెక్రెటరీ

కళావంతుల విద్యాసంఘము గుంటూరు.

ఈ సంఘము యొక్క అధ్యక్షులగు శ్రీయుత సుబ్బయ్య గారును, వారితోడి కళావంతుల సంఘ సంస్కరణ కొరకు పాటుపడుచున్న శ్రీయుత భాస్కర్ ఈశ్వరయ్య గారును సికింద్రాబాదు హైదరాబాదులందు ఉత్సాహము పూరితమైన ఉపన్యాసము లిచ్చుచున్నారు సికింద్రాబాదు యందు జరిగిన సభయందు శాస్త్రీయము. నిజాం రాష్ట్రములోని ఇతర జిల్లాల లోని కళావంతులు కూడ నవీన భావములను దూరముగనే యుంచుచున్నారు సికింద్రాబాదునందు ఈ విషయమున పనిచేయుచున్న మానవ సేవాసంఘము వారును, ముఖ్యముగా శ్రీయుత శ్యామరావుగారును తమ రాష్ట్రములోని జిల్లాలందు కళావంతుల సంస్కరణము సేయదలచిన ఉద్యమమేదైన చేపట్టవలెను ఇట్టి స్థితిలో మీరు ఈ ప్రాంతము లందు ప్రబోధము కలిగించుచున్న మానవ సేవా సంఘము వారు పంపవలెను

ఈ సంఘము వారు ద్రవ్య సహాయము కొరకు ప్రకటించిన విజ్ఞప్తికి పత్రికలు తోడ్పడవలెనని కోరుచున్నాము. ఈయుద్యమమును ప్రోత్సహించుటకై మన రాష్ట్రము లోని సంస్కార ప్రియులు సహాయ మొనర్చ బూనుదురు గాక!

నలగొండ

(స్వకీయ విలేఖరి)

కాల స్థితి

దేవరకొండ, మిర్యాలగూడెము తాలూకాల యందు ప్రారంభింపబడిన క్షామ నివారణపనులు (Famine relief works) అన్నియు నిప్పటికి దాదాపు ముగిసినవి ఆరంభమునుండి యిప్పటికి సుమారు ౭౦ కుటుంబముల జనులకు నివారణ గలిగినదని ఆనవాలు. పేదలకు బహుకాల ముగ కష్టము మగుట చే వ్యవసాయపు పనులు లేక బాధింపడుచు లభించరు అయినను దేవరకొండనుండి మిర్యాలగూడెమువరకు ఒక రోడ్డు నిర్మాణము చేయబడుచున్నది. వర్షాభావమువలన కొన్నిచోట్ల పనులు మొదలిడి దెయమున్నాండి, ఈ పనులు సమాప్తమగుటకు కొంతకాలము పట్టును అయినను ఈపని మరల మొదలగుటకు క్రిందటి సంవత్సరము ఆకాశ తటాకముల నిర్మాణము కొరకు ఏర్పాటు చేయబడినది జిల్లా ఒక్క తాలూకాదారుగారు, ఆప్రాంత ముయందలి విషయమై ప్రత్యేకించుచున్న శ్రద్ధ ప్రశంసా పాత్రము.

సంస్థానములు మొదలగునవి ఒకచోటనుండి మరొక చోటికి వీనిని పోవుటకు తగిన కాలవరము కొరకు వారికి ఆటంకములు కొన్ని హైదరాబాదునుండి తెప్పింప బడినవి

గ్రామ గ్రామమున, ఈపని జయప్రదముగ సాగిన, ఒక్కొక్క గ్రామము ఆ కరువు నివారణ కలుగ గలదనుటలో సందియము లేదు.

శీతోష్ణస్థితి

మిరియాలగూడెము ఈ గ్రామముల వాస్తవ ప్రవృత్తమున్న కొంతమంది విరివిగా ప్రవర్తించుచున్నవి గోదావరి ఆయాగ్రామములు పనిచేయుచున్నవి. కాని, మొదలు తెచ్చిపెట్టుట కిరాయికొలము పట్టును

దూప్పలి.

(ప్రత్యేక విలేఖరి)

రాజి పోలీసు.

ఇదివరకు ప్రకటించిన ప్రకారము హుజూరాబాదు జిల్లా అధికారులగు రాయి రఘుచంద్ర ప్రసాద రాయల్ గారు మహాదేవపురము, పర్కాల్ తాలూకాల జమాబందీ పర్యటనము పూర్తిచేసికొని ఈ నెల ౯ వ తేదీని ఈ గ్రామము మీదుగా స్వస్థానము చేరిరి ప్రస్తుతము తమ నివాస స్థానమందే యుండి, హుజూరాబాదు తాలూకా జమాబందీ చేయుచు న్నారని తెలియుచున్నది.

సప్తాహము.

ఇదివరకు నిర్ణయించిన ప్రకారము ప్రకటించిన సప్తాహము నంగిరాయిపేట గ్రామపురమునందు బ్ర॥ శ్రీ గంగు వెంకట నారాయణశాస్త్రి గారిచే గ్రామాధికారులగు శ్రీయుత వెంకట లక్ష్మణరావుగారి గృహమున వైశాఖ శు॥ ౧౨॥ శుక్రవారము ప్రభృతి వైశాఖ బ॥ ౪॥ శుక్రవారము వరకు అతి వైభవముగ జరుపబడినది. ఈ సందర్భమున ప్రతిదినము బ్రాహ్మణులకు అన్నసంతర్పణను భజన, పురాణ కాలక్షేపము జరిగినవి. దాన సత్కార్యము నిర్విఘ్నముగా నెరవేరుట సంతోషకారకము గదా?

హరికథా కాలక్షేపము.

పై సప్తాహ సందర్భమున బ్ర. శ్రీ ముకిరాల కృష్ణయ్యగారు “సావిత్రి” యను హరికథను చెప్పి భక్తుల ఆనందపరిచిరి.

కల్యాణోత్సవము.

వైశాఖ శు॥ ౧౦ గురువారమునుండి బ॥ ౪ శుక్రవారము వరకు శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవము జయప్రదముగా జరిగినది. వైశాఖ బ॥ 3 నాడు రథోత్సవమును, ౪ నాడు నాకబలియున్నగునవి పెక్కులు వైభవములతో జరుపబడినవి. ఈ రథము మిక్కిలి జీర్ణదశయందున్నది. పురవాసులీ విషయమున శ్రద్ధబూని క్రొత్త రథమును చేయించిన బాగుండునని మా యభిప్రాయము

చిన్న పాఠశాలా స్థాపనము

గద్వాల సంస్థానములో రేపల్లియను గ్రామములో అన్నిజాతుల వారు విద్య నభ్యసించుటకు యొక పాఠశాల నియమించెదరు. ఇందువలనను ధన సహాయము కావలసి యున్నది. హైగ్రామములో ఆది హిందువులకు నెవ్వరును యిప్పటి వరకును ఒక బావియైనా లేకుండుట యెంతయు శోచనీయము. రేపల్లె లక్ష్మారెడ్డి కొమారుడు శివారెడ్డియను వారు అతిహీనదశలో నున్న వారి కష్టములను చూచుటకై ఒకబావి త్రవ్వించిరి. ఆబావి పూర్తిగా ముగియుటకు మునుపే వారు స్వర్గమునకు పోయిరి. ఈ సక్రమ కార్యమును నెరవేర్చినవారీ బావి పూర్తి చేయుటకు గ్రామ పాఠశాల నిమిత్తమున్ను సహాయమును ధనికులు గ్రహించుదురు గాక! గద్వాల సంస్థానములో ఆక్కడక్కడ చేరవలసినవి సమాచారం ధర్మపాఠశాలలు స్థాపించుటకు ప్రయత్నము జరుగుచున్నది ఇది ప్రత్యక్షము మాయందరికీ తెలియవలసియున్నది.

శుభం

శ్రీ శారదాంబాయైనమః

శ్రీ మేధాదక్షిణామూర్తి సదాశివ గురుపరబ్రహ్మణేనమః

సత్యము. జ్యోతిషము. సత్యము.

జాతక ఫలములు.

అనుభవముమీద మీకే తెలియగలదు.

దైవజ్ఞ శ్రీ పండిత ఒ. వి. ఆర్. శర్మగారు.

సుప్రసిద్ధ గోదావరీ శాస్త్రుల్లు వీరి వంశ పరంపరా అనేక వత్సరముల నుంచి ఈ శాస్త్రమందు కీర్తి పొందియున్నారు. ఈ జ్యోతిష శాస్త్రమందు అనేక అపూర్వ అముద్రిత గ్రంథములు జదివి అనుభవము సంపాదించియున్నారు. అనేక జాతకములు పరీక్షించి వ్రాసియుండుటవల్ల విశేషానుభవము గలదు. వీరు తెలగాణ మాహ్యాంబులుగ ర్పుపరచి అడుగంటియున్న యీ శాస్త్రమును వృద్ధిలోనికి దెచ్చి ఇందుకొన్ని గ్రంథములు పామరులు పండితులగునట్లును, పండితులకు సహకారిగనుండునట్లును వ్రాసిరి. ఆంధ్ర ఆంగ్ల భాషలలో ముద్రింపించిరి. ఈ గ్రంథములు విశేషముగా ప్రజాంభించి వీనిని జదివిన వారెల్ల పాండిత్యము వహించి అనేక రహస్యములు నేర్చుకొనిరి. ఇదిగాక ఈ శాస్త్రమును జ్యోతిష ప్రకాశిక అను నామమున నొక మాసపత్రిక ప్రాసి ప్రచురపరచిరి. వీరు దొరలకు దొరసానులకు గొప్ప ఉద్యోగస్థులకు జడ్జీలు కలెక్టరు మొదలగు వారికిని గొప్ప గొప్ప వ్యాపారస్థులకు మారువాడీలకును విదేశ శాస్త్రజ్ఞులకును జాతకములు వ్రాసి యోగ్యతాపత్రిక లనుపొంది యుండిరి బొంబాయి, సెలోను, ఆస్ట్రేలియా, జాంజిబారు, స్విట్జర్లాండు, కలకత్తా మొదలగు ప్రదేశములనుంచి ఆర్డర్లువచ్చుచున్నవి. ఇదిగాక వీరు 1923 సం॥ డిశంబరు నెలలో కాకినాడ పట్నంలో అఖిల జ్యోతిష మహా సభ జరిపిరి. ఈ సభకు పూనా, బొంబాయి, కలకత్తా ఇంకా అనేక గ్రామములనుంచి పండితులువచ్చి అనేకసంశయములు వీరితో చర్చించి కొన్ని తీర్మానముల గావించిరి. కాంగ్రెస్సుకు అఖిల భారత హిందూ మహా జన సభకు ముహూర్తం ఏర్పరచి ప్రఖ్యాతిగాంచిరి. వీరు సికింద్రాబాదు వచ్చి నాలుగు మాసములు అయినది ఒక నెల లోపుగా బొంబాయి వెళ్లనైయున్నారు.

యోగ్యతా పత్రము.

పండిత, జ్యోతి. ఒ. వి. ఆర్. శర్మగారికి

అయ్యా, మీరునాకు చెప్పిన సాంఖ్య శాస్త్రప్రకారము నావివాహము మీరు సుడిగి నిర్ణేదియుండ ప్రయత్నముగ సంభవించినది. నాజన్మ జాతకముగాని ఆరివార నక్షత్రములుగాని యెట్టివో యెరుంగని నాయట్టివానికి చెప్పిన మీయుక్తుల్ని, యథార్థ పాండిత్యవైదుష్యము గొనియెంతయు అభినందించుచున్నాడను. జ్యోతిష శాస్త్రము సందర్భమానములేని నాసోదరులు తమయనిపేకత నిరాకరించి నైన, నాయట్టి యనుభవజ్ఞుల యభిప్రాయము తెలుసుకొనగలరని నమ్ముచున్నాడను. శ్రీయుత శర్మగారి చిరకాలానుభవ ఫలరసము నాస్వాదించిరి. కాలజ్ఞులైన సరిలుటకు నాసోదరులకే హెచ్చరించుచున్నాడను.

20—5—27 } ఇట్లు
సికింద్రాబాదు } యస్ యస్ మూర్తి
టీచర్ మహబూబ్ కాలేజి సికింద్రాబాద్

రుసుముల వివరములు.

		రూ.	అ.	పై.
(1)	ఒక సంవత్సరమునకు విధశా ఫలములను జీవితకాలములోవచ్చు ముఖ్యాంశములను ఆయుః పరిమితియు, వ్యాపారాదుల వృద్ధిక్షయములు లాభ నష్టములు వ్రాయుటకు	[illegible]	0	0
(2)	జాతకములేని వారికి సాంఖ్య శాస్త్రప్రకారము ఒక సంవత్సరమునకు జాతకము వ్రాయుటకు	5	0	0
(3)	రెండుసంవత్సరములకు విధశాఫలములు వ్రాయుటకు	6	0	0
(4)	5 సం॥ విధశాఫలములు వ్రాయుటకు 1 నెలకు	15	0	0
(5)	ఒక మహాదశకు అంతర్దశా ఫలములుగా వ్రాయుటకు	20	0	0
(6)	ఒక మహాదశకు విధశా ఫలములు విపులముగా వ్రాయుటకు	30	0	0
(7)	పూర్ణ జాతకమునకు సమయములు అవస్థలు మొదలగునవి కట్టి అంతర్దశా ఫలము వ్రాయుటకు	50	0	0
(8)	సంపూర్ణ జాతకమునకు గ్రహస్ఫుటములు షోడశ వర్గములు సమయములు అవస్థలు మొదలగునవి కట్టి విధశా ఫలములు వ్రాయుటకు	245	0	0
(9)	సంపూర్ణ జాతకమునకు గ్రహస్ఫుటములు షోడశ వర్గలు సమయములు అవస్థలు మొదలగునవి కట్టి మాస ఫలములు వ్రాయుటకు	500	0	0

సంవత్సరము మాసము దినము జన్మ ఘడియలు పుట్టిన స్థలము తెలియజేయవలెను.
సగము ఉదయమునిచ్చిన శేషం కంపెనీ రూపాయలు

సూచన:—ఉదయం 8—30 గం మొదలు 11—30 వరకును మధ్యాహ్నము 2గం॥ మొదలు 6 గంటల వరకు వచ్చి ఆర్డర్లు వగైరాలు యివ్వవచ్చును. ఆర్డర్లు ఇచ్చేవారు ఆర్డరుతో సగముసగము ఫీజు ఇవ్వవలెను. లేక పోస్టు మనియార్డరు ద్వారా పంపవచ్చును.
ఫలముపాదు ఈ విలాస చిరునామాకు వ్రాయుడు.

పండిత జ్యోతి. ఒ. వి. ఆర్. శర్మ.
దైవజ్ఞులు
2272 సుబియా వీధి, సికింద్రాబాదు.

ఓటో దిల్ బహారు.

(రిజిస్టర్డు)

నామము తరులు చాలమంది ఉపయోగించి యుండవచ్చును. కాని ఓటోదిల్ బహారు వలెన విధముగు అత్తరు ఇది పరిమళ పుష్పములచే నూతన విధముగ తయారుచేయబడినది. కొన్ని చుక్కలు వేసిన దాని వాసన వ్యాపించి మనస్సు, మెదడునకానందము కలిగించును. ఇంతేవిధమైన మిశ్రమములేక, ఈ అత్తరు దానికదియేసాటి మిక్కిలి భాగముకు అనువశరము.

ఒక డ్రాం బుడ్డి ఒకి ధర రు ౧—౧—౦ కంపెని
అరడ్రాం „ „ „ „ ౧—౦—౦
అరఔన్సు „ „ „ „ ౨—౦—౦
సువాసనగల కోర్దులుచితముగా పంపబడును.

ఓటో రోజ.

ఇదిగులాబి పుష్పములచే తయారు చేయబడినది. చేలమువాలు యింతకొన్ని చుక్కలు వేసిన గులాబి పుష్పముల సువాసన వ్యాపించును. (ఒక తులము బుడ్డి వెల ౧—౧—౦) కంపెని

ఓటో జెస్మిన్.

ఇది మల్లె పుష్పములచే తయారుచేయబడినది చాల పరిమళముకలది (ఒక తులము బుడ్డివెల రు ౧—౧—౦) కంపెని

సోల్ ఏజంట్లు — ది ఆంగ్లో ఇండియను డ్రగ్ అండు కెమికల్ కంపెని, ౧౧౦౫ జుమ్మామసీదు బొంబాయి
హైదరాబాదు ఏజెంటు —
పూర్ణిదాసు రంఛోడుదాసు
చార్మినారు, హైదరాబాదు.

———

ఉపయోగించుడు! బాగుగాని చారించుడు!

సులోచనములు.

మన దేహమునకు మొదటి అలంకారము నయనమే. ఈ నయన నీరోగవంతముగ దేవురించిరా అట్టివిశేష అవస్థల రోగ నివారణమై దోష నివారణమై నాయనులను కొల్లగులకు పిశదమే గదా

“సర్వేంద్రియాణాం నయనం ప్రధానం”

కన్నులు! కన్నులు! కన్నులు!

అవి మీ యోగ్యతకెంత హేతు భూతమో ఆలోచించరా? అట్టి కన్నుల యందెట్టి రోగమువచ్చినను శాశ్వతము బంధించునటువంటి అతిక్యోరమ ఎండిపోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగములను నిర్మూలించు మందు యేది? ఈ రోగములు రూపుమాపు వరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మావద్ద ప్రజలకు దొరకును.

రాయల్ సులోచనములు కంపెని

జెమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

బుద్ధ భగవానుని జయంత్యుత్సవము.

లోకమందలి త్యాగులలో మహా త్యాగియు, ప్రపంచమునందంతను వెలిగించిన మహా జ్యోతియు, నగు బుద్ధ భగవానుని జయంత్యుత్సవము నడచిన వైశాఖ పౌర్ణమి నాడు హిందూ దేశములోని పలుతావులందే కాక పాశ్చాత్య దేశములందును జరుపబడినది.

అమెరికా ఖండములోని విఖ్యాత నగర రాజమగు "న్యూయార్కు"లో నంది సందర్భమున "చైనా ఇండియా ఫ్రెండ్‌షిప్ డిన్నర్" (చైనా హిందూ దేశముల మైత్రి విందు) ౧౭ మే నాడు సాయంత్రము జేసి చేయబడినది. చైనా ముఖ్య రాయబారి ప్రధాన అతిథిగా నుండెను. మొత్తము ౨౦౦ మంది ప్రఖ్యాతిగల అతిథులు విందునకు దయచేసిరి. జపాను, పర్షియా, టర్కీ, ఇజిప్టు దేశముల రాయబారులు ప్రతినిధులుగ విందునందు పాల్గొనిరి. డిసిల్వాగారు సింహళ ద్వీప ప్రతినిధిగా పనిచేసి అమెరికా ఖండ [illegible] విశ్వ విద్యాలయముయొక్క డీను, [illegible] ఉపన్యసించుచు పాశ్చాత్య దేశములకు లభించిన [illegible] జ్ఞానము ప్రాచ్య దేశముల భిక్షయేయని పలికిరి. చైనా జపాను దేశముల రాయబారులు తమ తమ దేశములకు కలిగిన నాగరికత యంతటికి హిందూ దేశముయొక్క అనుగ్రహమే కారణమని నొక్కి పలికిరి. డాక్టరు ఆనంద కుమారస్వామి (సింహళ ద్వీప వాస్తవ్యులు) గారు, బౌద్ధమత సిద్ధాంతములు ఇప్పటి [illegible] ప్రపంచమునకు ఎంతో యావశ్యకములో వివరముగా [illegible]. మతము, తత్త్వశాస్త్రము, [illegible] యము ఇవి అరేబియా పర్షియా, ఇండియా, చైనా, జపాను మున్నగు దేశములుగల ఏషియా ఖండమున [illegible] సమానముగ [illegible] నేటి కాలమున ఏషియాఖండమున పునరుత్థానము కలుగుచున్నదనియు, [illegible] ప్రసంగించిరి. డాక్టరు [illegible] చాటర్జీగారు, హిందూ దేశాభ్యుదయము [illegible] హిందూ మహమ్మదీయ మైత్రియొక్క యావశ్యకతను గూర్చి మాట్లాడిన పిదప, [illegible] రాయ గారు [illegible] బుద్ధుని త్యాగము [illegible] ప్రపంచ రాష్ట్రములలో [illegible] ప్రాముఖ్యమును ఉన్నత స్థానమును పొందగలిగినదని [illegible] ప్రకటించిరి.

[illegible] విద్యాలయ [illegible] జయంత్యుత్సవము జరుపబడెను [illegible] దేశములోని [illegible] అధ్యక్షులు [illegible] పూర్వము [illegible] నగరమున [illegible] జయంత్యుత్సవము జరుపబడు చుండెడిది. [illegible]

మోటారు ప్రయాణము.

ఏనిమిది పది నెలలనుండి స్టేషను—కరీంనగరమునకు నడుము మోటారుబండి నడచుచున్నది. అది నడపింపబడుచున్న కొలదిదినముల తరువాత పెద్దపల్లి రైల్వేస్టేషను కలుపబడెను. ఇందుకు చాలమంది సంతసించిరి. కాని యదియ్యేడాలోనే యంతరించెను. ఆ రోడ్డుమీద సింగరేణి టాక్సీకారు నడుపుచున్నారట! ప్రతిరోజు మోటారునందు రెండు స్థలములు (Seats) అధికార్లకొరకు కాపాడి యుంచవలయునట! ప్రతికారునందును ఏడు మూడవతరగతియును ఒకటి మొదటి తరగతిదియును టిక్కెట్లు అమ్మవలయునట! దానిలో మూడవతరగతి రెండు స్థలములు అధికార్లకొరకు పోగా మిగిలిన స్థలములుమాత్రమే యుండును. అయినను టిక్కెట్లమ్ముటకు గూడ సరియైనవేళ లేదు. ఒక్కొకప్పుడు సాయంత్రికి మోటారు స్టేషనుకు చేరగనే టిక్కెట్లు నిచ్చుచుందురు. ఒక్కొకప్పుడు ప్రొద్దున నాల్గుఘంటలకు రావలయునని చెప్పుదురు. నాల్గుఘంటలకు పోయినవో నావరకే టిక్కెట్లమ్మబడి యుండును. అందుచే కొందఱకు నిరాశకలుగుచున్నది. చాలమంది మోటారు కైయుండి మూడు నాల్గు దినముల కైనను టిక్కెట్లు దొరకక తుదకు ఏదొ యెద్లబండిపైననో పోవలసిన వారైయున్నారు.

మోటారున్నదికదా యని ధైర్యముతో నుండి వెళ్లకు నిరాశకల్గుటచే యొందఱకో రెండింతల ఖర్చులు కెగుటకు నాలస్యమును, నష్టమును, కలుగుచున్నది. మోటారువలన లాభమునకు బదులు నష్టముమాత్రము కలుగుచున్నది. కనుక మోటారువారు, రెండు మోటార్లనైనను నడుపవలయును; లేదా యింకొకరు తమ కారును నడపించుటయందు ఆక్షేపణ నైనను తొలగింపవ లెను. అధికార్లు దీనివిషయము లక్ష్యమిత్తురుగాక!

వెంకటరాజన్న అవధాని

ఒకసారి పరీక్షించి చూడుడు

మా వద్ద అన్ని విధముల స్టేషనరీ సామానులు దొరకును. ప్రాత ఫైల్సుకొత్తవలె పూర్తిగ క్రొత్తవిగ దోచునట్లు చేయబడును. అన్ని విధముల జరీ నక్షీ పనులు గలిగిన కొల పైనకరం కేసులు చేయబడును. పట్టుదారముతో ముత్యములతో నరవిచిత్ర చిత్రములను, ఇతర చిత్రములును, సటములపై కుట్టబడును. తయారు చేయ బడినవి కూడ దొరుకును. వివరముల కొఱకు దిగువ విలాసమునకు వ్రాయుడు:—

భిడె బ్రదర్సు

గాలీగూడ చమన్

హైదరాబాదు (దక్కన్.)

దక్కన్ రాయల్ సినిమా

రెసిడెన్సి బజారు.

శనివారము ౨౧ వ మే నుండి శుక్రవారము ౨౭ వ మే వరకు.

"విద్యావతిభార్య"

చూపబడును.

యతివిచిత్రమైన సీన్ సీనరీలతో; నీతిబోధక మైనకథా సందర్భములతో ప్రదర్శింపబడును.

రాబోవు శనివారము 28వ మే నుండి

గోపీచంద్ చూపబడును.

డీసేన్ గారి గృహౌషధశాల.

దీనిలో విద్యుచ్ఛక్తి గల రెండు ఔషధములు గలవు, నిత్యవిధిని బట్టి రాబడు 101 రోగములకు మిక్కిలి ఉపయోగకరమయినది. ప్రతి ఔషధము 100 మొదలు 400 మోతాదులు వరకు పయోగించవచ్చును.

ఇయ్యది సర్వ జ్వరములను, ఉదర జాడ్యము లను, హృదయ జాడ్యములను, కాసశ్వాసలను, తది తర్ణ రోగములను కుదుర్చును. త్వరపడుడు కాలమును ధనవ్యయ ప్రయాసలను, తగ్గించి కష్టమును తొలగించు కొను. ఒకటి ఇంటను, ఒకటి వెంటను, సదా కొని ఉంచుడు.

పి. పి. రాజ్ అండు కో.

నెం, ౨౪ స్టేషన్ రోడ్డు,
నాంపల్లి హైద్రాబాదు.

బైజునాథ్ అండు కంపెనీ.

రెసిడెన్సి రోడ్డు, హైద్రాబాదు (దక్కన్).

మా వద్ద అన్ని విధముల విద్యుచ్ఛక్తి సంబంధ ములు, మోటరులు, బాగు చేయబడును. మోటారు బ్యాట్రీలు కూడ స్టాకులో గలవు. ప్రాతవి కూడ బాగు చేయబడును. బ్యాట్రీ చార్జింగునకు ప్రత్యేక పరికరములు, యంత్రములుండుటచే ౨౪ గంటలలో చార్జి చేసి యిచ్చెదము. విద్యుచ్ఛక్తి పనులు నిపుణులగు మిస్త్రీ ప్రేజరు చక్కగా చేసి యిచ్చును. మిస్త్రీ మోల్డింగ్ వెల్డింగ్ పని బాగుగ చేయును. ఇతర మిషినులు కూడ సప్లై చేయగలము.

రెడ్డికుల నిర్ణయచంద్రిక.

ఆంధ్రభాషా పోషకులును గోలకొండసంస్థానాధీశ్వరులునగు శ్రీ రాజా రాజేశ్వరరావు బహద్దరు గారి ఔదార్యమును స్వయముచేసి శ్రీమాన్ శేషాద్రి రమణ కవులు, శతావధానులు శ్రీమాన్ పెద్దనుండడి వెంకటకృష్ణ కవి, మరికొండతి విద్వద్గ్రంధ్యులతో వివిధాధారములతో రెడ్డిపిరులు క్షత్రియవంశ సంజాతులని నిర్ణయించి వ్రాయించిన గ్రంధము ముద్రింపఁబడుచున్నది. వలయువారలకిప్పుడు ఆర్డరుకు వ్రాసిన సరసమైనవెలకు వి. పి. ద్వారా పంపబడును.

గోలకొండ ప్రెస్
తూర్పు బజారు,
హైదరాబాదు దక్కన్.

ఖిడిలు

తరగతి తెనుగు సనాతన ధర్మము. నిజాము రాష్ట్రమందలి అన్ని పాఠశాలలోను చదువబడుచున్న అత్యుత్తమ వేదాంత గ్రంధము. వెల. 1-0-0

హారలాలు (చిత్రకథలు) ,, 1-0-0

ములుగు వెంకటరమణయ్య,
ఖమ్మంమెట్టు (నిజాం.)

ఉత్తమ గ్రంధములు.

ఇదివరకు పండితులకు మాత్రమే దొరుకచుండెడివి.

ప్రాచీన కవుల కృతులు.

సూతసంహిత—పట్టుపెంట్ల సోమనాథకవి వెల ౨-౦-౦
(౨౫౦ పుటలు పెద్ద గ్రంథము)
బ్రహ్మోత్తర ఖండము ,, ౧-౮-౦
షట్చక్రవర్తి చరిత్రము—గౌరన ,, ౧-౦-౦
పద్మ పురాణము ,, ౧-౧-౦

వెలలన్నియు తగ్గింపు

వలయువారికి క్రింది విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

గోలకొండ పత్రికా కార్యాలయము
తూర్పుబజారు హైదరాబాదు దక్కన్

నాలుగు జీవితావసరములు

బ్యూటీపౌడరు

ఇది మూలికలచే సిద్ధము చేయబడినది. దీని నుపయోగించిన ముఖము కాంతి గానుండును. మచ్చలు మొదలగునవి పోగొట్టును. వెంటనే వాడినచో స్ఫోటకము మచ్చలు కూడ పోవును. ఉపయోగించు విధము ప్రతి డబ్బాపై నుండును. వెల ఒక పౌను రు ౧—౮—౦. అర్ధ పౌను ౦—౧౨—౦.

మెడికేటెడ్ హేరాయిల్

ఈ తైలము మూలికలచే వైద్య శాస్త్ర విధముగ తయారు చేయబడినది. ఇందు పరిమళ వస్తువులు మిశ్రమము చేయబడినవి. శిరోబాధ తగ్గును. మెదడు నకు బలము కలుగజేయును. వెంట్రుకలు పోయిన స్త్రీలుపయోగించినవారి వెంట్రుకలు నిలుచును. ఎల్లప్పుడు వాడినచో తెల్ల వెంట్రుకలు కాకుండ చేయును. మనో పరిశ్రమ చేయువారికి మిక్కిలి యుపయోగకారి. వెల బుడ్డి ౧కి ౧౨ అణాలు.

సుర్మై నూర్ బసర్

అన్ని విధముల నేత్రవ్యాధులకు సాటిలేని ఔషధము. దీనిని సదా తెగక యుపయోగించిన సులోచనముల నవసరముకలుగదు. వెల పెద్ద బుడ్డికి రు ౧; చిన్న బుడ్డికి ౦—౮—౦ లు.

బర్క్యుమంజన్

ఈ దంతధావన చూర్ణము పెక్కు మూలికలు చేర్చి తయారు చేయబడినది. కొలది దినములు మాత్రమే యుపయోగించిన సర్వ వ్యాధులు పోనాడును. చిగుడు నొప్పులకు శ్రేష్ఠమైనది. దంతములు శుభ్రపడి ముత్యములవలె తెల్లగానుండును. ఎల్లప్పుడుపయోగించిన దంతములు గట్టిపడి వెంటనే పడిపోకుండా నుండును. ఒక సంవత్సరమునకు సరిపోవు చూర్ణము బుడ్డి వెల రు ౧ చిన్నది ౦—౮—౦.

వలయువారు దిగువ విలాసమునకు వ్రాయవలయును.

డాక్టరు హెచ్. జె. యమ్. ప్రసాద్,
గోలిగూడ హైదరాబాదు దక్కన్.

విత్తనములు

వర్షకాలపు మొలకలు

అన్నిరకముల కాయగూరల పుష్పవిత్తనము లమ్మబడును. మొలకలు అగుటకు అర్హతలను నిరూపించుము. తోటలు వేయువిధములు తెలిపెదము. అన్ని విధముల వృక్షముల గూర్చి సలహానిత్తుము. వెలలు పట్టిక ఉచితము.

ఎం. ఆర్. సిద్ధరామయ్య ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్. (లండన్)
తో ఉద్యానశాస్త్ర నిపుణుడు.

హార్టికల్చరల్ ఇన్‌స్టిట్యూట్,
బులెటిన్ ఆఫీసు సమీపము,
౧౫౯. సీతాఫల్‌మండి, సికింద్రాబాదు.

ఉపయోగించుడు

"ఇలియాస్ కంపెనీ"

యొక్క

హిందూ దేశమందు మిక్కిలి ప్రశంసింపబడిన, మేలైన, మంచి సువాసనగల, బర్మా [illegible] లను తయారు చేయునది ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంట్—గోపాల్దాసు మాల్జీ
[illegible], సికింద్రాబాదు (దక్కన్.)

రబ్బరు స్టాంపులు

మావద్ద అన్నివిధముల రబ్బరు స్టాంపులు మేలైనవి చాల చౌక ధరలకు తయారు చేయబడును. సచిత్రపు పట్టిక ఉచితము.

ముజహర్ కంపెనీ, రబ్బరుస్టాంపు మేకర్స్.
సుల్తాను బజారు సమీపము, మార్కెట్టు రోడ్డు,
హైదరాబాదు.

[illegible] ప్రెస్సు   [illegible]

REG No N 45   REG No M 2195

గోలకొండ పత్రిక
[illegible]
సంవత్సరము చందా రు. ౮-౦-౦
అర్ధ సంవత్సరము ,, ,, ౪-౮-౦
విడి పత్రిక ౦-౧-౬

STAMP

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn